క్లుప్తంగా

తిమ్మసముద్రంలో నేత్రదానం


మృతుడు బొద్దులూరి సాంబశివరావు (ఫైల్)

ఇంకొల్లు (చినగంజాం): తిమ్మసముద్రం గ్రామానికి చెందిన బొద్దులూరి సాంబశివరావు (78) బుధవారం చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులు మృతుని నేత్రాలు సేకరించేందుకు ఒప్పుకున్నారు. దీంతో శంకర కంటి ఆసుపత్రి వైద్యులు కార్నియాలు సేకరించారు. మృతుని కుమారులు బొద్దులూరి కిషోర్, బొద్దులూరి శ్రీధర్, కోడళ్ళు దజ్యోతి, త్రివేణి, కుమార్తె రాయపాటి ఉషారాణిలకు ఇంకొల్లు రోటరీ క్లబ్ అవయవదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహనరావు, జెట్టి వెంకటేశ్వర్లు (స్వామి), అధ్యక్ష, కార్యదర్శులు, ట్రెజరర్ భవనం అంజిరెడ్డి, కరి కమలేశ్వరరావు, వంకాయలపాటి శ్రీమన్నారాయణ అభినందనలు తెలిపారు.

ఘనంగా అమ్మవారి సప్తాహం


కారంచేడు హరేరామ ఆశ్రమంలో విశ్వంభరానందగిరి స్వామివారి ఉపన్యాసం

కారంచేడు: మండల కేంద్రమైన కారంచేడు కాలువ సెంటర్‌లోని శ్రీ వశిష్ట హరేరామ జప యజ్ఞ ఆశ్రమ మఠంలో ఏడు రోజుల పాటు హరేరామ జ్ఞాన సరస్వతీ అమ్మవారి సప్తాహంను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆశ్రమ పీఠాధిపతులు ప్రణవానందగిరి స్వామివారు తెలిపారు. చీరాల నీలకంఠపురం ఇంటర్నేషనల్ శారదా పీఠం వ్యవస్థాపకులు, పీఠాధిపతులు విశ్వంభరానందగిరి స్వామి వారి సహకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గంగానదీ పుష్కరాలను పురస్కరించుకొని కాశీ, హరిద్వార్ పుణ్యక్షేత్రాలకు ప్రయాణం నిర్వహించనున్నట్లు చెప్పారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో సరోజిని

చీరాల టౌన్: ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అర్జీదారులు, ప్రజలకు వేసవిలో తాగునీటికి ఇబ్బందులు పడకుండా రెవెన్యూ అధికారులు కూడా సేవా కార్యక్రమాలకు తమవంతుగా చేయూతనివ్వడం అభినందనీయమని చీరాల ఆర్డీవో పి.సరోజిని అన్నారు. బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో వేసవికాలం సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా మంచినీటి చలివేంద్రాన్ని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు ఏర్పాటు చేయగా ఆర్డీవో సరోజిని ప్రారంభించారు. వీఆర్వోలు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

అర్చకుల సమస్యలు పరిష్కరించండి


దేవదాయ శాఖ నూతన కమిషనర్‌కు పుష్పగుచ్ఛాలు అందిస్తున్న అర్చకులు

చీరాల టౌన్: దేవాదాయ శాఖలో పని చేస్తున్న అర్చకులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలని బాపట్ల జిల్లా అర్చక సంక్షేమ సంఘం అర్చకులు దేవాదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణను కోరారు. బుధవారం విజయవాడలో నూతన దేవాదాయ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణను బాపట్ల జిల్లా అర్చక సంక్షేమ సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

రెండు బైక్‌లు ఢీ.. ఇద్దరికి గాయాలు

అద్దంకి రూరల్: రెండు బైకు ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన బుధవారం రాత్రి అద్దంకిలో చోటు చేసుకుంది. క్షతగాత్రుల బంధువులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని తిమ్మాయపాలెం గ్రామానికి చెందిన నూతలపాటి కోటేశ్వరరావు, వేంపాడు గ్రామానికి చెందిన చల్లా చెన్నయ్య అద్దంకి వారి గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యంలోని తిమ్మాయపాలెం గుండ్లకమ్మ బ్రిడ్జి వద్దకు రాగానే రెండు బైకులు ఢీకొన్నాయి. స్థానికుల సమాచారంతో 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

విధి నిర్వహణలో జాగ్రత్త

చినగంజాం: విధులు నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో బుధవారం ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. శాఖలో అభివృద్ధి పనులను చిత్తశుద్ధితో నిర్వహించాలని, ప్రజలకు పూర్తి న్యాయం చేయాలని, పథకాలు అమలయ్యేలా చూడాలన్నారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కె. స్వరూపరాణి, ఏఈపీఆర్ డి. దాసు, హౌసింగ్ ఏఈ రాజశేఖర్, జేఈ రామకుమార్, మనోజ్, అమర్, తోటవారి ధర్మసత్రం చైర్మన్ టి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఎంకు స్వాగతం

ఈబీసీ నేస్తం నిధుల విడుదల కార్యక్రమానికి బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్కాపురం విచ్చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి.. శాలువాతో సత్కరించారు. పలు సమస్యలపై చర్చించారు.


సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో ఎమ్మెల్యే కరణం బలరాం, వైఎస్సార్ సీపీ చీరాల ఇన్‌చార్జి కరణం వెంకటేష్


సీఎం జగన్ మోహన్ రెడ్డిని సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య


సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ అద్దంకి ఇన్‌చార్జి కృష్ణ చైతన్య

జగనన్నతో ఉజ్వల భవిష్యత్


13వ వార్డులో స్టిక్కర్ అంటిస్తున్న సచివాలయ కన్వీనర్


చినగంజాం: మూలగాని వారిపాలెంలో నాయకులు, గృహసారథులు


కొత్తపాలెంలో స్టిక్కర్లు అంటిస్తున్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు

బల్లికురవ: రాష్ట్రంలోని ప్రజలందరికీ జగనన్న పాలనలోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు తెలిపారు. బుధవారం జగనన్నతోనే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కొప్పరపాలెం, వేమవరం, మల్లాయపాలెం, కొణిదెన గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలకు సంబంధించిన స్టిక్కర్లు అంటించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వి. అంజిరెడ్డి, గంగా ప్రసాద్, ప్రత్తిపాటి అంకయ్య, కె. వీరనారాయణ, పి. వెంకట రామిరెడ్డి, పి.అంజనేయులు, గరికపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్'కు అనూహ్య స్పందన

యద్దనపూడి: జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నీవే జగన్ కార్యక్రమానికి మండలంలో విశేష స్పందన లభిస్తోంది. యద్దనపూడిలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు రావూరి వేణుబాబు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించటంతో పాటు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు.. యద్దనపూడి సర్పంచ్ వల్లేరు రేణుకాబాలకోటేశ్వరావు, దూళ్లిపాళ్ల వేణు, మీనుగ అంకినీడు, వీరేంద్ర, ఎస్‌కే మోహిద్దీన్, నల్లపునేని వేణు, వడ్లపాటి కృష్ణ పాల్గొన్నారు. యద్దనపూడి ఎస్సీ కాలనీలో ఎంపీపీ పులగం రజని, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు, సచివాలయ కన్వీనర్ గొర్రె సురేష్ , మున్నంగి వీరయ్య కుప్పాల కృష్ణయ్య పథకాలను వివరించారు. యనమదలలో వైఎస్సార్‌సీపీ నాయకులు మారెళ్ల శ్రీధర్, సర్పంచ్ రాయి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో స్టిక్కర్లు అంటించారు. జంగా ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు. వింజనంపాడులో సర్పంచ్ తూబాటి సుమలత, బాలకృష్ణ, చిలుకూరి కృష్ణయ్య పథకాలను లబ్ధిదారులకు వివరించారు.

సంక్షేమానికి సారథుడు సీఎం జగన్

చీరాల టౌన్: రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం అని.. విద్య, ఉపాధి అవకాశాల్లో రాష్ట్రాన్ని ముందంజలో నడిపిస్తున్న సీఎంకు అంతా బాసటగా నిలుస్తున్నారని వైఎస్సార్ సీపీ నాయకులు, కొత్తపాలెం సచివాలయం కన్వీనర్లు బక్కా శివప్రసాద్‌రెడ్డి, నాగజ్యోతి, నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపాలెం పంచాయతీలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆదేశాలతో 'మా భవిష్యత్తు నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అవలంబిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు పార్టీ అందించిన స్టిక్కర్లను గృహాలకు అంటించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఒక్కో ఇంటికి జరిగిన మేలు, సంక్షేమ పథకాల లబ్ధి వివరిస్తూ కరపత్రాలను అందించారు. నాయకులు సురేష్ రెడ్డి, వందనం, వలంటీర్లు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్‌కు విశేష స్పందన

అద్దంకి రూరల్: జగనన్న మాభవిష్యత్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు తెలిపారు. బుధవారం అద్దంకిలోని 17వ వార్డు, 13వ వార్డులో సంక్షేమ పథకాలను తెలియపరిచారు. ప్రతి ఇంటికీ బ్రోచర్లు అందజేసి స్టిక్కర్లు అంటించారు. కౌన్సిలర్ జబ్బార్, సచివాలయ కన్వీనర్ షేక్ కరిముల్లా, 13వ వార్డులో సచివాలయ కన్వీనర్ కూరపాటి రామకోటేశ్వరరావు, గృహసారథులు పాల్గొన్నారు.

చినగంజాం: మండలంలోని కొత్తపాలెం పంచాయతీ మూలగాని వారి పాలెం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మాజీ సర్పంచ్‌లు కొణసం వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కొల్లాటి ఏడుకొండలు, మేడికొండ సునీల్, కుక్కల వెంకట కృష్ణారెడ్డి, ఆసోది సూర్యనారాయణరెడ్డి, సోపర్ల రామలక్ష్మణ్, కుంచాల శ్రీను, అఖిల్, చంటి, వాసు, ఎలీషా, నిఖిల్ పాల్గొన్నారు.

చినగంజాం: మండల కేంద్రం చినగంజాం సచివాలయం 1 పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా గృహ సారథులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ నల్లమోపు పద్మప్రియ, సుబ్బారెడ్డి, పాదర్తి ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రతి గడపకూ తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రచారం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్ ప్రసన్న, బాలు వర్మ, గ్రామ వలంటీర్‌లు పాదర్తి రవికుమార్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): ఇంకొల్లు సచివాలయం పరిధిలో బుధవారం రాత్రి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు పర్యటించారు. బండ్ల వెంకట సుబ్బారావు, ధనుంజయ రాజు, ఉమ్రాన్, అమ్మిశెట్టి శ్రీనివాసరావు, షేక్ రఫీ, చిన్ని పూర్ణారావు, డోగిపర్తి అయ్యప్ప స్వామి, జేసీఎస్ కన్వీనర్ మస్తాన వలి, తిమోతి, కో ఆప్షన్ షేక్ సుభాని, తూమాటిలూధర్, సలీమ్, బండారు సందీప్, ఏజర్ల కళ్యాణ్, బాబు, సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా జగనన్న మాట

కేశవరప్పాడు (కారంచేడు): ఇప్పుడు ప్రతి ఇంటా జగనన్న చెప్పిన మాటే వినబడుతోందని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గోగినేని సతీష్‌బాబు అన్నారు. బుధవారం మండలంలోని కేశవరప్పాడులో నిర్వహించిన మా నమ్మకం, భవిష్యత్తు జగనన్న అనే కార్యక్రమంతో జగనన్న అమలు చేస్తున్న నవరత్నాల కార్యక్రమాన్ని ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళిన నాయకులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు ప్రభుత్వం నుంచి మీకు ఎలాంటి పథకాలు అందాయో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా –ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కారంచేడు గ్రామంలో జేసీఎస్ మండల కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో యార్లగడ్డ పాపారావు, స్థానిక నాయకులు, సచివాలయ కన్వీనర్లు మా భవిష్యత్తు జగనన్న కార్యక్రమం నిర్వహించారు.

జగనన్నతోనే ప్రజలంతా!


గోపాలపురంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: ప్రజలంతా జగనన్నతోనే ఉన్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం గోపాలపురంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ జగనన్న పాలనలో కుటుంబాని అందిన సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నకు మద్దత్తు నిలుస్తామని మహిళలు తెలిపారు. ఇంటింటా స్టిక్కర్లు అంటించి, సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేశారు. అద్దంకి మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఇస్తర్ల వెంకటరావు, యర్రా చౌదరిబాబు, సింగమనేని నాగేశ్వరరావు, ఎంపీటీసీ తుపాకుల సుజాత, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు పాల్గొన్నారు.

బీసీల పక్షపాతి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి


వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న హ్యాట్రిక్ ఎమ్మెల్సీ పోతుల సునీత, నాయకులు

● మూడోసారి ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన పోతుల సునీత

చీరాల: 'రాష్ట్రంలో అన్ని రంగాలతో పాటు అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. బీసీల అభ్యున్నతికి పాటుపడుతూ ప్రజాప్రతినిధులుగా, నామినేటెడ్ పోస్టుల్లో అగ్రభాగం కేటాయించారు' అని హ్యాట్రిక్ ఎమ్మెల్సీగా ఎన్నికైన వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. మూడోసారి శాసనమండలి సభ్యురాలిగా బుధవారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ర్యాలీగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్సీ పోతుల సునీత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతలలో చూపిస్తున్నారన్నారు. అందుకు నిదర్శనమే ఎమ్మెల్సీ నియామకాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్ద పీట వేశారని పేర్కొన్నారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని తూచ తప్పకుండా నెరవేర్చి అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి అంకుటిత దీక్షతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా చేయని విధంగా సంక్షేమం కోసం నేరుగా లబ్ధిదారుని ఖాతాల్లో నిధులు జమ చేస్తూ జనరంజక పాలన చేస్తున్నారన్నారు. రాజకీయ పదవులు, ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవుల్లో బీసీలు, మహిళలకే ప్రాధాన్యం ఇచ్చారన్నారు. మూడున్నర కాలంలో నవరత్నాల పథకాలను తీసుకువచ్చి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ 95 శాతం మేర పూర్తి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. బీసీలంతా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. 2024లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీని కట్టబెట్టేందుకు కృషి చేయాలన్నారు. వైఎస్సార్ సీపీ నేతలు పోతుల సురేష్, మాజీ కౌన్సిలర్ మల్లెల బుల్లిబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యమైన సిమెంట్ భారతి

పర్చూరు: భవన నిర్మాణాల్లో నాణ్యమైన భారతి సిమెంట్‌ను ఎంచుకోవాలని టెక్నికల్ సర్వీసెస్ సీనియర్ అధికారి ఎస్.భవానిశంకర్, డిప్యూటీ మేనేజర్ మార్కెటింగ్ ఎస్.వి.సుబ్బారెడ్డి సూచించారు. మంగళవారం రాత్రి నూతలపాడు గ్రామంలో బీఎంఆర్ షాపులో భవన నిర్మాణ మేస్త్రీలు, కార్మికులకు భారతి సిమెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. వారు మాట్లాడుతూ భవన నిర్మాణంలో నాణ్యతకు, దీర్ఘకాలం మన్నికకు భారతి సిమెంట్ పేరొందిందని తెలిపారు. కట్టడాలు పూర్తి నాణ్యతతో ఎక్కువకాలం ఉండేందుకు దోహదపడుతుందన్నారు. బీఎంఆర్ స్టీల్ కార్పొరేషన్ యాజమాని హరనాథ రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టెక్నికల్ సర్వీసెస్ సీనియర్

1289 మందికి రూ.1.93 కోట్లు మంజూరు

బల్లికురవ: వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకంలో భాగంగా మండలంలోని 20 సచివాలయాల పరిధిలో 1289 మందికి రూ. 1.93 కోట్లు మంజూరైనట్లు ఎంపీడీవో సీహెచ్ కృష్ణ బుధవారం తెలిపారు. గత ఏడాది 1146 మందికి మంజూరు కాగా ఈ ఏడాది 143 మంది పెరిగారని, వీరందరికీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారులకు సొమ్ము జమచేశారని ఎంపీడీవో వివరించారు.

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు


బుక్‌లెట్‌ను అందిస్తున్న వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్

చీరాల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇంటి ముందుకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని తోటవారిపాలెం గ్రామ పంచాయతీలోని సచివాలయం 2 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకటేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజాబలంతో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ప్రజలకు సమస్యలేమైనా ఉంటే వాటిని కూడా సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందించారు. ఎంపీడీవో నేతాజీ, ఏపీఎం సుబ్బారావు, పీఏసీఎస్ అధ్యక్షులు బి.కేశవులు, బి.సాంబశివరావు, బి.మురళి, వి.వాసు, బి.జ్వాలానరసింహ, ఎస్. కోటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, ప్రసాద్, మురళి, వెంకటేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు, వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు


గొల్లపూడి మంచినీటి చెరువును పరిశీలిస్తున్న ఆమంచి కృష్ణమోహన్

పర్చూరు: మండల పరిధిలోని గొల్లపూడి గ్రామంలోని ప్రజల తాగునీటి సమస్యకు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అధికారులను సూచించారు. బుధవారం గొల్లపూడిలో రెండు మంచినీటి చెరువులను పరిశీలించారు. వేసవి దృష్ట్యా తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ రేగుల గడ్డ ఏలియా మనుమరాలు రాజకుమారి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు సర్పంచ్ యర్రాకుల రామకృష్ణ, దేవరపల్లి ఉపసర్పంచ్ తోకల కృష్ణమోహన్, కార్యదర్శి సురేష్, జంగా అనీల్, ఉప్పుటూరు సర్పంచ్ వై.తిరుమలేశ్వరరావు, గాదె సురేష్, ఆకుల హేమంత్, కొక్కిరాల చిన్న, ముప్పాళ్ళ రాఘవయ్య, కొల్లా శ్రీహరి, ఎస్. గౌతమ్, నూతలపాటి బలరాం, ఎంపీటీసీ కొండూరి గోవిందు, శ్రీనివాసరావు, ఆర్. దయారావు, పద్మారావు, సుధీర్, శేషయ్య, అరుణ్, పవర్ శరత్, పవర్ నవాక్, భాగ్యరాజు, జీవరత్నం, బుజ్జి, భూషణం, తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ, గంగమ్మ తల్లికి నైవేద్యాలు

కారంచేడు: గ్రామ దేవతలు పోలేరమ్మ తల్లి, జగజ్జనని గంగాభవానీ అమ్మవారి శిళ్ళు, 36వ తిరునాళ్ళు, శిడిమాను మహోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారికి బుధవారం తలంట్లు నిర్వహించి, భక్తులు నైవేద్యాలను సమర్పించారు. గ్రామ దేవతగా విరాజిల్లుతున్న పోలేరమ్మ, గంగాభవానీ అమ్మవార్లకు ఉదయం నుంచి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు పెద్ద ఎత్తున ఉత్సవాలను ప్రారంభించారు. మొదట అమ్మవారికి తలంట్లు నిర్వహించి, ప్రతి ఇంటి నుంచి నైవేద్యాలు, పొంగళ్ళు సమర్పించారు. సాయంత్రం బొల్లావులను ఘనంగా పావనం, ఊరేగింపు నిర్వహించారు. ఈ నెల13న రాజు, ప్రధాని బియ్యం కోల, బద్దెగొర్రె, 14న పాలవెల్లి, కథాకాలక్షేపం, 15న ఆగుమంచి బోనాలు (ఆడపడుచుల జమ్మి పొంగళ్ళు), సాయంత్రం పోలేరు దగ్గర గంగా, కాటమరాజుల తర్కవాదం, 16న ఉదయం పశువులను గుడి చుట్టూ తిప్పడం, శిడిమహోత్సవం, తిరునాళ్ళు ఘనంగా జరిపేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.


కారంచేడులో ప్రత్యేక అలంకరణలో గ్రామ దేవత గంగమ్మతల్లి

వైభవంగా వీరాంజనేయస్వామి తిరునాళ్ల

బల్లికురవ: మండలంలోని వెలమవారి పాలెం గ్రామ సమీపంలో వేంచేసి ఉన్న వీరాంజనేయస్వామి 38 వ వార్షిక తిరునాళ్ల బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులచే ఉదయం 5 గంటలకు వీరాంజనేయస్వామికి తమలపాకుల పూజ, సింధూర పూజ చేపట్టారు. వెలమవారిపాలెం గ్రామంతో పాటు పరిసర గ్రామాల్లోని భక్తులు ఆలయ సన్నిధానానికి చేరి పొంగళ్లు పెట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనేక మొక్కుబడి ప్రభలు, భారీ ఎలక్ట్రిక్ ప్రభ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. బల్లికురవ ఎస్సై వి. వేమన సిబ్బందితో ట్రాఫిక్‌తో అంతరాయం లేకుండా శాంతి భద్రతల పర్యక్షించారు.

పోలేరమ్మ తల్లికి నైవేద్యాలు

చీరాల టౌన్: పేరాల హరిప్రసాద్‌నగర్‌లో వేంచేసియున్న పేరాల పోలేరమ్మ తల్లికి బుధవారం భక్తులు నైవేద్యాలు చెల్లించారు. మంగళవారం రాత్రి వైభవంగా జరిగిన 48 వార్షికోత్సవ తిరునాళ్లు పురస్కరించుకుని కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన పేరాల పోలేరమ్మ తల్లికి భక్తులు మొక్కుబడులను తీర్చుకున్నారు.